ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

ఆదివారం 14-12-2025 పేజీలు : 06





# ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)ః

వరంగల్ జిల్లాలో రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందరరేగా జిల్లాలో రెండో విడతలో ఈ నెల 14వ తేదీన ఆదివారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. వయో వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటు చేశారు.


మిగతా 5లో...


# నేడే రెండో విడత పోలింగ్




**ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

హన్మకొండ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు.


మిగతా 2లో...




# ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి) :

ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరగనున్న రెండవ విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని,


మిగతా 4లో...

# తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా సురావు బాబురావు నియామకం

### టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ నియామక పత్రాన్ని అందజేత





**ఎల్కతుర్తి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆదేశాల మేరకు సురావు బాబురావును హనుమకొండ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారుడు సుకినే సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్ పాల్గొన్నారు. ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, సుకినే సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రెండో దశ ఎన్నికలకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో నేడు జరిగే రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, పలిమెల మండలాల పరిధిలో సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడిందన్నారు. ఎన్నికల సందర్భంగా భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ ఎస్ 2023 లోని సెక్షన్ 163 అమలులో ఉన్నాయని ఎస్పీ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చేయకూడదని అభ్యర్థులు పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని ఎస్పీ అన్నారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయాలు, అలాగే డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు.

# భారీ బందోబస్త్ నడుమ రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** పంచాయితీ రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నేడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1894 మందిపోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, ఏసిపిలు, 18మంది ఇన్స్పెక్టర్లు, 32మంది ఎస్.ఐలు, 120 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, 333, కానిస్టేబుళ్ళు 1133, హోంగార్డ్స్ 258 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని, ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# నేడే రెండో విడత పోలింగ్

**ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**






**హన్మకొండ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి):** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు:**హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు -961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 13,**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచి, వార్డు మెంబర్ల ఎన్నికలలో ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించారని తెలిపారు. విలువైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా సట్ల సదానందం



వర్ధన్నపేట,డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాజ్యాధికార పార్టీ వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అధ్యక్షులుగా సట్ల సదానందం ని నియమించడం జరిగింది . తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజు ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ పటేల్ అధ్యక్షతన వర్ధన్నపేట మండల అధ్యక్షులుగా శ్రీ సట్ల సదానందం ని నియమించడం జరిగింద ఈ సందర్భంగా చెట్ల సదానందం మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదేశానుసారం పార్టీ ఆదేశాలను క్రమశిక్షణతో పాటిస్తానని పార్టీ నియమ నిబంధనలకు కంకణ బద్ధున్న అయి ఉంటానని తెలియపరుస్తూ ఈ రాష్ట్రంలో దాదాపుగా 78 సంవత్సరాల నుంచి ఏలుతున్న ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయని బీసీలు అగ్రకులాలు ఆది పద్యాల పల్లకి మోషే బోయిలుగానే మిగిలిపోతున్నారని కేవలం బీసీలు ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే పనిచేయడం జరుగుతుందని రాబోయే కాలంలో బీసీలకు రాజ్యాధికారం అనే నినాదంతో ముందుకు పోతామని బీసీని ముఖ్యమంత్రి చేసే వరకు నిద్రపోయేది లేదని ఇప్పటికైనా బీసీలు కళ్ళు తెరవాలని యావత్ తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ సమాజాన్ని కోరారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ ఇన్చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజు కి అదేవిధంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు పెండల సంపత్ పటేల్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు.

## వెన్నుపోటు భయం! సర్పంచ్ అభ్యర్థులకు కంటిమీద కునుకు కరవు



నెక్కొండ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో, సర్పంచ్ అభ్యర్థులు తమ ప్రత్యర్థుల కంటే సొంత వర్గం 'కట్టప్ప'లతోనే ఎక్కువ భయపడుతున్నారు. వెన్నంటే ఉండి, వెన్నుపోటు పొడిచేవారు తమ టీమ్‌లోనే ఉన్నారన్న అపనమ్మకం అభ్యర్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తోంది. ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్న కొందరు కార్యకర్తలు రహస్యంగా ప్రత్యర్థులకు సమాచారం చేరవేయడం, లేదా ప్రచారం పూర్వయ్యాక ఓటర్లను ప్రభావితం చేయడం వంటి గుసగుసలు వినిపిస్తున్నాయి. టికెట్ దక్కని అసంత ృప్త వర్గాలు పగ సాధించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకుంటున్నాయనే అనుమానంతో, కొందరు అభ్యర్థులు తమ టీమ్‌లోని ముఖ్యులపైనే నిఘా పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అంతర్గత 'కట్టప్ప'ల బెడద ఎన్నికల వ్యూహాల గోప్యతను దెబ్బతీస్తూ, మండల ఎన్నికల వాతావరణాన్ని గందరగోళంగా మారుస్తోంది. పోలింగ్ రోజు వరకు తమ చుట్టూ ఉన్న వారిపై పూర్తి భరోసా ఉంచలేనిదుస్థితిలో సర్పంచ్ ఆశావాహులు మథనపడుతున్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కళ్యాణానికి మంత్రులకు ఆహ్వానం

**. ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహ రెడ్డి**



నర్మెట డిసెంబర్ 13 ప్రజాజ్యోతి: కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీ ఈరోజు హైదరాబాదులో రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ గారిని మరియు బీసీ సంక్షేమ శాఖ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మెదక్ జిల్లా స్థానిక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి కలిసి రేపు ఆదివారం రోజున ఉదయం అత్యంత వైభవంగా జరగబోయే మల్లికార్జున స్వామివారి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి స్వామివారి ప్రసాదాలు మరియు కండువాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు శ్రీ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి సభ్యులు చిగిరి కొమురయ్య సార్ల లింగం బొచ్చు ఎల్లయ్య వె లుగుల మల్లేశం గొరిగె రవి పయ్యావుల ప్రవీణ్ యాదవ్ మెరుగు నరేష్ గౌడ్ పల్లె మహేష్ యాదవ్ నంగునూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ



వరంగల్ తూర్పు డిసెంబర్ 13 ప్రజాజ్యోతి : వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ వరసిద్ధి వినాయక కాలనీ లో 35 డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్ట్ కార్పొరేటర్ క్యాండిడేట్ మెరుగు అశోక్ ఆధ్వర్యంలో 17/12/2025 బుధవారం రోజున అయ్యప్ప స్వామి మహా పడిపూజ అన్నప్రసాద పోస్టర్ విడుదల చేయడం జరిగింది అయ్యప్ప స్వామి మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న 35 డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, అయ్యప్ప స్వాములు మెంగని రాజు, పిన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి, అంకతి అఖిల్, పిన్ రెడ్డి ప్రణీత్ రెడ్డి, ఇట్టబోయిన సంతోష్, తోగరు సాయి, మరియు బేర కిషన్, వెలగందుల శ్రీనివాస్ చారి, రోషన్ తదితరులు పాల్గొనారు.

## టి. కే తండా సర్పంచ్ ను సన్మానించిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 13 ప్రజా జ్యోతిః రాయపర్తి మండలం తెట్టే కుంట తండా లో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్ సంతోష్ ను శనివారం శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, తండా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ ఎంట్రన్స్ పరీక్ష

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 13. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రెండు రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో మామునూరు మరియు చొప్పదండి నవోదయ విద్యాలయాలలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందుట కొరకు ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో 253 మంది దరఖాస్తు చేసుకోగా 181 మంది హాజరైనట్లు 72 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం నందు 198 మంది దరఖాస్తు చేసుకోగా 133 మంది హాజరైనట్లు 65 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలియజేశారు పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో144 సెక్షన్ తో, వైద్య శిబిరాలు ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరి వెంట ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు లక్ష్మీప్రసన్న, సోమలింగం, క్లస్టర్ లెవెల్ అబ్జర్వర్ క్యాతం శ్రీధర్, పరీక్షల సహాయకులు కుసుమ క ృష్ణ?మోహన్, చల్ల కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్పంచ్ కర్రె లక్ష్మి కి ఘనంగా సిపిఐ సన్మానం



ఎల్కతుర్తి డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామ సర్పంచిగా సిపిఐ నుండి ఎన్నికైన కర్రె లక్ష్మి బిక్షపతిని ఘనంగా సన్మానించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోనీ సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన కర్రె లక్ష్మీ బిక్షపతిని శాలువా బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని గోపాల్పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ బాష్ మియా, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, గన్నారపు రమేష్, మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకటరాజం, మంచాల రమాదేవి, నేదునూరి రాజమౌళి, భాష బోయిన సంతోష్, కొట్టేపాక రవి, నాయకులు గుంటి రాజేందర్, యల్ల సంజీవ్, ఆలువాల రాజు, పి. రాము, వై. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సన్నూరు గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తాం

### గ్రామ సర్పంచ్ చిన్న పాక రజిత రాంబాబు

**రాయపర్తి డిసెంబర్ 13 ప్రజాజ్యోతిః**

సన్నూరు గ్రామాన్ని ప్రగతి పదములో నడిపింప చేస్తానని నుతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని సన్నూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా తనను భారీ మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు పేరుపేరునా క ృతజ్ఞత అభివందనాలు తెలుపుతున్నమని తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామీణ అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలున్న తలలో నాలుకల్లా ఉంటూ గ్రామాభివ ృద్ధి తన లక్ష్యంగా పనిచేస్తానని రజిత రాంబాబు తెలిపారు.



## పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు



**?చిట్యాల ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 13,**

మండల పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టింది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మండలానికి ప్రత్యేకంగా 200 మంది పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్ పి కేటాయించారు.?ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన పోలీస్ ఫోర్స్‌ను ఉద్దేశించి మండల ఎన్నికల పోలీస్ ఇంచార్జ్, డి.ఎస్.పి నారాయణ నాయక్ మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది పాటించవలసిన నియమావళిని వివరిస్తూ విధుల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.?అనంతరం సి.ఐ మల్లేష్ సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ మండల ప్రజలు, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా హసీనాబాను అక్బర్ ఖాన్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరా?కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థిగా హసీనా భాను అక్బర్ ఖాన్ ను ప్రకటించినట్లుగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరైనా చెప్పుకుంటూ ప్రచారం చేస్తే అది తప్పుడు ప్రచారమని ఓటర్లు వారి మాటలను నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ ను భారీ మెజారిటీతో గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంధాలయా చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, నాయకులు వామన్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు చల్ల నారాయణరెడ్డి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మహాదేవపూర్ లో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించి అక్కడ వున్న హమాలీ కార్మికులకు కండువలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,గ్రామపంచాయితీ కి వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వ%శీ% ఇచ్చినవని ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ నాయకుల మోసపురితమైన మాటలు నమ్మొద్దని, మహాదేవపూర్ ను అభివ ృద్ధి చేయాలన్న, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న అది బీజేపీ తోనే సాధ్యం అని, అందరు తప్పకుండ మహాదేవపూర్ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి చాగర్ల రమాదేవి,రవీందర్ గార్ల బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్,వెంకటస్వామి, సందీప్ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ని పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి) :**

గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పరిశీలించారు. తరిగొప్పుల మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ లో ఏర్పాటు చేసిన డి.ఆర్.సి ను పరిశీలించిన అదనపు కలెక్టర్ పోలింగ్ పార్టీల బయలుదేరు, ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ ఏర్పాట్లు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా సమీక్షించారు. అనంతరం నర్మెట్ట మండలంలోని టి.జి.ఎం.ఎస్ నర్మెట్టలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్లను కూడా పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా, సమయపాలనతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఎన్నికల నిర్వహణలో కీలకమైన కేంద్రాలు. పోలింగ్ బ ృందాలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయి పారదర్శకతతో, శాంతియుతంగా సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ జనగాం, ఎం.ఎస్.ఓ, ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు, ఎం.పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## ఓటేయ్యండి ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి) :**

ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరగనున్న రెండవ విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. నేడు (ఆదివారం ) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు.



## ఓటు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

### ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం-గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14 :**

ఓటు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామని ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని నూతనంగా ఎన్నికైన గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 129 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీనగర్ ప్రజలు తమను ఆదరించి ఆశీర్వదించారని మొదటిసారి సర్పంచ్ గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామన్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు క ృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్నేహితులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు.



# నగరంపల్లి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాం

గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

225 ఓట్ల మెజార్టీతో కొడారి హైమావతి ధనుంజయ గెలుపు



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** తమపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన నగరంపల్లి గ్రామస్థులకు రుణపడి ఉంటామని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ అన్నారు. సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు తమ గెలుపు అంకితం ఇస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఈ సందర్భంగా వారన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర- పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రెండవ విడతలో ఆదివారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ దివాకర.ములుగు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను,ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్,రూట్ అధికారులకు తెలుపాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.రూట్, జోనల్,నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ?ంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని,పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.సిబ్బందికి సందేహాలుంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగాట్రైనింగ్ కూడా ఏర్పాటుచేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు,తహశీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ కలెక్టరేట్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లాలో రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రెండో విడతలో ఈ నెల 14వ తేదీన ఆదివారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. వయో వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గీసుకొండ, గంగాదేవిపల్లి పోలింగ్ కేంద్రాలు, దుగ్గొండి మండలం వెంకటాపూర్, దేశాయిపల్లి పోలింగ్ కేంద్రాలు, నల్లబెల్లి మండలం నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్, నందిగామ పోలింగ్ కేంద్రాలు, సంగెం మండలం సంగెం జడ్పీ హై స్కూల్, మొండ్రాయి పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చి దిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ను కలిసిన లక్ష్మారెడ్డిపల్లి సర్పంచ్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో లక్ష్మారెడ్డి పల్లి నూతనంగా గెలుపొందిన సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి ఉప సర్పంచ్ మొగిలి శంకర్ వార్డ్ మెంబర్స్ మామిడాల శరత్ బాబు జన్నె శరత్ బాబు ఎడ్ల ప్రియాంక మొగిలి అంజమ్మ సదయ్య లను సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

# చిన్నారి 21 కి హాజరైన సర్పంచ్

**కట్కూరి రాధిక శ్రీనివాస్**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** గణపురం మండల కేంద్రంలో ఎర్రమ్మ గడ్డ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలూరి లక్ష్మిమొగిలి కూతురు సప్న కుమార్తె 21 కు హాజరైన నూతన సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు వీరితో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వ్యవసాయ శాఖ వైస్ ప్రెసిడెంట్ గణపురం ఉప సర్పంచ్ ఓరుగంటి కృష? కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ ఎండి చోటే మియా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి నేరెళ్ల రాజు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు మెంబర్లు జన్నె శరత్ బాబు మొగిలి అంజమ్మ సదయ్య ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. చేరిన వారిలో యూత్ నాయకులు గాదె ఓదెలు జన్నె నరేష్ జన్నె సుబుద్ధి జన్నె సుమంత్ పెండెల రాజు తదితరులు చేరారు.ఇట్టి కార్యక్రమంలో లక్ష్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కోటగుళ్ళ లో ప్రభుత్వ వైద్యుల పూజలు



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 14:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం జిల్లాలోని కాళేశ్వరం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సుస్మిత, మహా ముత్తారం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సందీప్ లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైద్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# కిట్స్ వరంగల్‌లో పూర్వ విద్యార్థుల మాణిక్యోత్సవ సంబురాలు



హసన్‌పర్తి,డిసెంబర్-13(ప్రజాజ్యోతి): కాకతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ, వరంగల్ ప్రాంగణంలో 1981%--%85 రెండో బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల మాణిక్య సంవత్సర రూబీ రీయూనియన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నలభై సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం సంస్థ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని సంస్థ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు పేర్కొన్నారు.పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు సంస్థ అభివృద్ధి, విద్యా విలువలు, పూర్వ విద్యార్థుల ఐక్యతపై విశేషంగా మాట్లాడారు. పూర్వ విద్యార్థుల మధ్య ఉన్న స్నేహబంధం భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని వారు అన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ సంస్థ ఖ్యాతిని పెంచుతున్నారని తెలిపారు. నాణ్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలే సంస్థ బలమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో సంస్థ యాజమాన్యం, అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాణిక్యోత్సవాన్ని స్మరణీయంగా మార్చారు.



# పోలీసు చిత్రహింసలతో దళిత యువకుడి మృతి

**-సంబంధిత పోలీసులపై మర్డర్, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్**

ఎన్టిపిసి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 13): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీసుల అక్రమ కస్టడీ, అమానుష చిత్రహింసల వల్లే మృతి చెందాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసులపై తక్షణమే మర్డర్ కేసుతో పాటు ఎస్సీ%--%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌ను బాధితుడి తల్లి లలితమ్మతో కలిసి మందకృష్ణ మాదిగ, జననేత టీపీసీసీ నాయకులు శ్యామ్ తదితరులు కలిసి కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, ఎలాంటి ఫిర్యాదు లేకుండానే నవంబర్ 4 నుంచి 10 వరకు రాజేష్‌ను అక్రమంగా పోలీస్ కస్టడీలో ఉంచి తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. చట్టవిరుద్ధమైన కస్టడీతో పాటు తగిన వైద్యం అందించకపోవడమే రాజేష్ మృతికి ప్రత్యక్ష కారణమని స్పష్టం చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాలు పూర్తిగా అసత్యమని ఆయన విమర్శించారు.బాధితుడి తల్లి లలితమ్మ మూడుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం దళిత కుటుంబంపై జరుగుతున్న స్పష్టమైన వివక్షేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సీఐలపై తక్షణమే చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజేష్ మృతదేహానికి నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులతో రీ%--%పోస్ట్‌మార్టం నిర్వహించాలని, చిలుకూరు, కోదాడ రూరల్, అనంతగిరి పోలీస్ స్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌లు, రాజేష్ పనిచేసిన పెట్రోల్ బంక్ వీడియో ఫుటేజ్‌లు, ఈ కేసులో సహ నిందితుల కాల్ డేటా బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు.ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ స్వయంగా కోదాడకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని, దళిత యువకుడి మృతికి న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

# ఆర్జీ-3 ఏరియాలో అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ పర్యటన

రామగిరి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) : ఆర్జీ-3 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ సి. సువర్?, ఐఎఫ్ఎస్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా రామగిరి అతిథి గృహంలో ఆమెకు రామగుండం%--%3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఓసీపీ%--%2 ఉపరితల గనిని సందర్శించిన సువర్?, వ్యూ పాయింట్ నుంచి క్వారీ పనితీరును పరిశీలించారు. గనుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మొక్క నాటి పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అవసరమైన అటవీ శాఖ భూముల విషయంలో సహకారం అందించాలని ఏరియా జీఎం కోరగా, అందుకు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్



సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఎస్టేట్స్ అధికారి ఐలయ్యతో పాటు సింగరేణి, అటవీ శాఖల ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జమ్మికుంటకు ఒయాసిస్ జననీ యాత్ర

**పిల్లలు లేని వారికి వరప్రదాయిని జననీయాత్ర**

జమ్మికుంట, డిసెంబరు13( ప్రజాజ్యోతి ): గ్రామీణ ప్రాంతాలలోని



ప్రజలు పిల్లలు లేకుండా అనుభవిస్తున్న మానసిక వేదనకు తెరదించేలా సంతాన సాఫల్యం అందించడమే ఒయాసిస్ జననీ యాత్ర లక్ష్యమని రీజనల్ మెడికల్ హెడ్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జననీ యాత్ర ఫర్టిలిటీ శిబిరాన్ని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి ప్రారంభించారు. ఫర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఒయాసిస్ ఫర్టిలిటీ ప్రయత్నాలను ఆయన అభినందించారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు ఆలస్య వివాహాలు శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో దంపతులను ఫర్టిలిటీ సమస్యలు ఏర్పడి పిల్లలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వయాసిస్ జననీ యాత్ర బస్సు యాత్ర ద్వారా దంపతులకు ఉచిత పార్టీ కన్సల్టేషన్, ఉచిత ఏ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష ఉచిత హిమగ్లోబిన్ పరీక్షలు అందజేస్తూ సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళుతూ సరైన వైద్య మార్గదర్శకం అందించుతూ దంపతుల భవిష్యత్తుకు సంతాన సాఫల్యం దారి చూపుతుంది. ఈ సందర్భంగా ఫర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య రావు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఫర్టిలిటీపై అవగాహన లేకపోవడం వల్ల తమకు పిల్లలు పుట్టరు అనే భావన అలాగే ఉండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ఒయాసిస్ జననీ యాత్ర బస్ సర్వీస్ ద్వారా సేవలను అందించుతూ సరైన మార్గదర్శకం చూపెట్టడం జరుగుతుందని వెల్లడించారు. 2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫర్టిలిటీ దేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో రీప్రొడక్టివ్ హెల్త్ కేర్ సంస్థగా నిలుస్తుంది అన్నారు. శాస్త్రీయ నైపుణ్యం నైతిక వైద్య విధానాలు అత్యున్నత ఐవిఎఫ్ లతో ఇప్పటివరకు దాదాపు లక్ష 15 వేల మంది కుటుంబాలకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందించడం జరిగిందన్నారు. డిసెంబర్ మాసంలో పిల్లలు లేని దంపతులు వైద్య పరీక్షల నిమిత్తం తమ వద్దకు వచ్చినట్లయితే తక్కువ వ్యయంకు పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండలోని అంబేద్కర్ చౌక వద్ద ఉన్న తమ ఆసుపత్రికి వచ్చినట్లయితే విస్తృత సేవలు అందించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జమ్మికుంట అధ్యక్షుడు తిరుపతిని శాలువతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ అండ్ కో ఫౌండర్ డాక్టర్ దుర్గాజీ రావు, ఒయాసిస్ సీఈవో పుష్పరాజ్ శెనయి, రీజనల్ ఇంచార్జ్ రాకేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జమ్మికుంట అధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



కొనరావుపేట: డిసెంబర్.13(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం కనగర్తి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలోయువకునికి తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ శివారులోని బావుపేట గ్రామానికి చెందిన జెరిపోతుల రమేష్ (29) అనే వ్యక్తి మండలంలోని నిమ్మపెల్లి గ్రామానికి వెళ్లి వస్తుండగా కనగర్తి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడ్డాడు. ఈ ప్రమాదంలో రమేశ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ కు తరలించారు.